# తెలుగు ప్రహేళికలు

## కంది శంకరయ్య





**శంకరాభరణం**

శరణం పండిత మానసాపహరణం, సరసానందద వాగ్విలాస చరణం, శబ్దార్థసం పూరణమ్ !

చరదత్యద్భుత సత్యదీశ్వరగణం, సాలంబనం "శంకరాభరణం", నిత్యమహం స్మరామి విలసద్ వాగ్దివ్యసింహాసనమ్ ॥



# తెలుగు ప్రహేళికలు

## 1. శ్రీరమావల్లభుని పేరేమిటి?[1]

తే.గీ. శ్రీరమావల్లభుని పేరుఁ జెప్పవలెను
సైన్యమున కధిపతి, యరి, జలము, మురళి,
ఛత్ర మనునవి త్ర్యక్షర శబ్దము లగు,
నడిమి వర్ణములఁ జదివినన్ దెలియును.

## 2. ఈ దేవుడు ఎవరు?

ఆ.వె. నలుమొగములవాని చెలువ యత్త కొడుకు
పగతు భార్య తండ్రి వైరి తనయు
బావ దాయఁ జంపువాని తండ్రి సుతుని
ప్రభువు మీ కొసంగు విభవములను.

## 3. ఇత డెవరు?

ఆ.వె. డాగు, కరుణ, బొడ్డు, బాగైన తార రెం
డక్షరముల పదము లందు మొదటి
యక్షరములఁ జదువ నంగజు శత్రువౌ
శంకఁ దీర్చు మనెను శంకరయ్య.

[1] సమాధానాలను 31వ పుటనుండి చూడండి.

## 28. ఈ పదాలు ఏమిటో చెప్పండి

సీ. కనులకు పెను వేదనను గూర్చు జబ్బేది?

శృంగారచేష్టకు గుర్తదేది?

వచ్చియు రానట్టి వరనిద్ర యేదది?

షడ్రుచు లం దామ్ల సామ్య మేది?

కాలి చివరి గుదికా లన నెయ్యది?

విస్తృతార్థ పదము విధ మదేమి?

మార్దవంబగు నూత్న మణికాంతి నేమండ్రు?

కోరికలను దెల్పుకొను మనండి.

తే.గీ. అన్నిటికి జూడ మూడేసి యక్షరమ్ము

లీవ లావలనుండి పఠించి చూడ

నొక్క విధముగ నుండును చక్కగాను

యోచనము జేసి చెప్పఁగ నొప్పు నిపుడు.

## 29. ఏ రాగమో యిది?

తే.గీ. జుట్టుముడి, జాలకము, వన్నె, జోగి, యగ్గి

ద్వ్యక్షర పదాలు; వాని యాద్యక్షరములఁ

జదువ సంగీతమున నొక్క చక్కనైన

రాగమై యొప్పుఁ దెల్పుడా రాగ మేదొ.

## 22. ఏమిటిది?

వందనమ్ము = అంజలి; రొంపి = బురద; పదవ తిథి = దశమి; ఆహ్లాదము = ముదము

**అం**జలి, **బు**రద, **ద**శమి, **ము**దము... ఈ పదాల మొదటి అక్షరాలను చదివితే సమాధానం '**అంబుదము**' (మేఘము).

## 23. ఏమిటిది?

ముక్కు = నాసిక; గర్వము = దర్పము; అమరపురి = స్వర్గము; శోణితంబు = రక్తము; ముక్తాఫలంబు = ముత్యము

**నా**సిక, **ద**ర్పము, **స్వ**ర్గము, **ర**క్తము, **ము**త్యము ఈ పదాల మొదటి అక్షరాలను చదివితే సమాధానం '**నాదస్వరము**'.

## 24. ఇదేమిటి?

యముని లోకమ్ము = నరకము; తాల్మి = సహనము; గౌతమి = గోదావరి; జింక = హరిణము.

న**ర**కము, స**హ**నము, గో**దా**వరి, హ**రి**ణము పదాల రెండవ అక్షరాలను చదివితే సమాధానం '**రహదారి**'.

## 25. ఇది ఏమిటి?

తోక = వాలము; నాగలి = హలము; మకరము = నక్రము; తూతకొమ్ము = మురళి.

**వా**లము, **హ**లము, **న**క్రము, **ము**రళి... పదాల మొదటి అక్షరాలను చదివితే సమాధానం '**వాహనము**'.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugu+Prahelikalu**

* * *